శనివారం, ఏప్రిల్ 13, 2024

4 PM

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Smart Edition

**నేను లోకల్.. రాగిడి నాన్‌లోకల్** 2



## షకీల్ కొడుకు కేసులో మరో ట్విస్ట్..

హైదరాబాద్, ఏప్రిల్ 13: మాజీ ఎమ్మెల్యే షకీల్కొ డుకు కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. రాహిల్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, రాహిల్ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో జూబ్లీహిల్స్‌లో 2022లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసును కూడా రీ ఓపెన్ చేయనున్నారు. ఈ కేసు దర్యాప్తు చేసిన అప్పటి పోలీసు అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పంజాగుట్ట కేసుమాదిరిగానే.. జూబ్లీహిల్స్ కేసులోనూ రాహిల్‌ను తప్పించారు అప్పటి పోలీసులు. తనకు బదులుగా వేరే వ్యక్తిని డ్రైవర్‌గా పంపించాడు రాహిల్. ఇప్పటికే ఈ కేసులో చార్జిషీట్ సైతం దాఖలు చేశారు పోలీసులు. చార్జిషీట్లోనూ రాహిల్‌ను తప్పించే ప్రయత్నం చేశారు అప్పటి జూబ్లీహిల్స్ పోలీసులు.




అసలేం జరిగింది..

2022 మార్చ్‌లో జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో కారు ప్రమాదం జరిగింది. ఈ ఘోర ప్రమాదంలో నెలల వయసున్న చిన్నారి ప్రాణాలు కోల్పోగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కేసు రీ ఓపెన్ చేశాక బాధితుల స్టేట్‌మెంట్‌ను పోలీసులు మరోసారి రికార్డ్ చేశారు. ఈ కేసు విచారణలో రాహిలే ప్రమాదానికి కారణం అని తేల్చారు. అయితే, జూబ్లీహిల్స్ కేసులో రాహిల్‌ను తప్పించిన అప్పటి పోలీసులపై చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి పోలీసులు ఈ వ్యవహారంలో ఎలాంటి స్టెప్ తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది

## ఢిల్లీకి వెళ్లనున్న కేటీఆర్..

హైదరాబాద్, ఏప్రిల్ 13:

02 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రేపు (ఆదివారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి ప్రస్తుతం సీబీఐ కస్టడీలో ఉన్న సోదరి కవితను కలిసేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు సమాచారం.



## రిమాండ్ రిపోర్ట్‌లో విస్తుపోయే నిజాలు

### చిన్ననాటి మిత్రుడి కోసం...

**మాజీ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి**

**ఎమ్మెల్సీకి పూర్తిస్థాయిలో రాధాకిషన్ సహాయం చేసినట్లు విచారణలో తేలింది.**

**పోలీస్ వాహనాల్లో ఎమ్మెల్సీకి డబ్బులను పంపిణీ**

**రిమాండ్ రిపోర్టులో సిమ్ కార్డు ఐఫోన్ కొని ఎస్ఐకి ఇచ్చినట్లు..**

**వారిపై నిఘా కోసం ప్రత్యేక బృందం**

హైదరాబాద్:

తెలంగాణలో ఎక్కడ చూసినా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే కనిపిస్తోంది. ఎవరి నోట విన్నా అదే విషయం వినిపిస్తోంది. ఈ కేసులో రోజు రోజుకు అనేక సంచలన విషయాలు బయటపడుతున్నాయి. తాజాగా ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఏ4గా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాధా కిషన్ వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. నలుగురు కీలక పార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా రాధా కిషన్ వ్యవహరించినట్లుగా పోలీసులు గుర్తించారు.



తన చిన్ననాటి మిత్రుడు అయిన ఎమ్మెల్సీకి పూర్తిస్థాయిలో రాధాకిషన్ సహాయం చేసినట్లు విచారణలో తేలింది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డబ్బులను రవాణా చేసిన రాధా కిషన్... పోలీస్ వాహనాల్లో ఎమ్మెల్సీకి డబ్బులను పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. టాస్క్ ఫోర్స్ వాహనాల్లో డబ్బులను ఎమ్మెల్సీకి అందజేసినట్లు పోలీసులు తెలిపారు. సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్సైని ఉపయోగించి డబ్బులను రవాణా చేసినట్లు గుర్తించారు. ఎమ్మెల్సీ డబ్బులకు ఎస్కార్ట్ ఇచ్చి డెలివరీ చేయించారని.. డబ్బుల వ్యవహారం బయట పడకుండా ఉండేందుకు కొత్త సిమ్ కార్డు ఐఫోన్ కొని ఎస్ఐకి ఇచ్చినట్లు రిమాండ్ రిపోర్టులో తెలిపారు.

వారిపై నిఘా కోసం ప్రత్యేక బృందం

బొలెరో వాహనంలో ఒక వ్యాపారవేత్త నుంచి డబ్బులు తీసుకుని మరీ ఎమ్మెల్సీకి రాధా కిషన్ టీం అందజేసింది. డబ్బుల రవాణాలో రిటైర్డ్ పోలీస్ అధికారి కీలక పాత్ర పోషించాడు. ప్రభాకర్ రావు ఆదేశాలతో రాజకీయ నాయకులపై నిఘా కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. రాజకీయ నాయకులపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రభాకర్‌కు రాధా కిషన్ చేరవేశారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురు రాజకీయ నేతలు కుటుంబ సభ్యులపై కూడా సదరు అధికారి నిఘా పెట్టారు. ప్రణీతరావు ఇచ్చే సమాచారంతో నిఘాను కట్టేశారని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు వెల్లడించారు. రాధా కిషన్‌కు సహకరించిన ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్లతో మాజీ పోలీసు అధికారులను సిట్ అధికారులు విచారించనున్నారు

## బీఆర్ఎస్?కు ఓటేస్తే.. మూసీ నదిలో వేసినట్టే...

### - రోడ్డు షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు



## కడియంపై మందకృష్ణ ఫైర్..

**ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్**



వరంగల్ : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచు కుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. 02

## నన్ను ఎదుర్కోలేకే ..

**మీడియాకు లీకులు.. తప్పుడు వార్తలు**

మెదక్, ఏప్రిల్ 13: "నన్ను రాజకీ యంగా ఎదుర్కొనే సత్తా లేక మీడియాకు లీకులు ఇచ్చి, తప్పుడు వార్తలు రాయించి లబ్ధి పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నిస్తున్న తీరు సిగ్గు చేటు" అని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పోటీ కూడా చేయని తనను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్నట్టు కథలు అల్లి ప్రచారం చేయడం బట్ట కాల్చి మీద వేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. 02



## రైతుల బాగుకోసం ప్రభుత్వం కృషి



హైదరాబాద్, ఏప్రిల్ 13: రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని.. 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. 02

# నేను లోకల్.. రాగిడి నాన్‌లోకల్, డమ్మీ క్యాడిండేట్

**ప్రచారంలో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి**



హైదరాబాద్: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జెడ్పీ చైర్ పర్సన్‌గా పని చేసిన నేను లోకల్ అని, వరంగల్‌కు చెందిన రాగిడి లక్ష్మారెడ్డి డమ్మీ క్యాడిండేట్ అని పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కీసరలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన కీసర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి, మైనంపల్లి హనుమంత్‌రావు, నక్క ప్రభాకర్ గౌడ్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ నేను లోకల్ కాదని చివాకులు పలుకుతున్నాడు. ఉమ్మడి రంగారెడ్డి జల్లాకు జెడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసి, మేడ్చల్ నియోజకవర్గం కోసం దాదాపు 3 వందల కోట్ల రూపాయాలు కేటాయించానని ఆమె తెలిపారు. అసలైన డమ్మీ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాగిడి లక్ష్మారెడ్డి అని, అతను వరంగల్‌కు చెందిన వారని అన్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి నాన్‌లోకల్ అని, బీజేపీ తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత ఎంపీ ఎన్నికలో రేవంత్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించిన ఘనత మాల్కాజ్‌గిరి పారమెంటుకు చెందిన ప్రజలదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదన్నారు. అదే స్పూర్తితో రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వల్లే పని చేయాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సమావేశానికి ముందు ఆమె కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కీసర మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుల బాగుకోసం ప్రభుత్వం కృషి



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని.. 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు అత్యధికంగా నిజామాబాద్‌లో 1లక్ష ఎల్ఎంటీ, కామారెడ్డిలో 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కావాల్సిన యంత్రాలు సిద్ధం చేశామన్నారు. 2350 నుంచి 2900 వరకు ధాన్యం కొనుగోలు క్వింటాలుకు ధర పెట్టి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎమ్ఎస్‌పీ కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఫీల్డ్ విసిట్ చేయబోతున్నామన్నారు. ధాన్యం ఎండపెట్టకుండా పొలం నుంచి బ్యాగ్‌లోకి ఆర్వెస్టర్ ద్వారా కోపిస్తే కొంత రైతులు నష్టపోతున్నారన్నారు. జూన్ 30 వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం పూర్తిగా ఎండిన తర్వాత అమ్మితే ఎంఎస్‌పీ రేటు వస్తుందని.. రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి.. బయట నుంచి రాష్ట్రానికి రాకుండా నిబంధనలు ఉన్నాయన్నారు. ఐరేసేస్ స్కాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు తరువాత రెండు రోజుల్లోనే రైతులకు డబ్బులు అందిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్ల బకాయిలు మొదలు పెట్టామని... కొందరు మిల్లర్లు వసూళ్లకు భయపడి ఇతర దేశాలకు పారిపోయారన్నారు. మూడు నెలల్లో 6 వేల కోట్ల లోన్స్ తగ్గించామన్నారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మిల్లర్లు బియ్యాన్ని బయట రాష్ట్రానికి వెళ్లకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు.

మిల్లర్ల విషయంలోనే కాదు అధికారుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని అన్నారు. నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో రవాణా బకాయిలు రూ.900 కోట్లు క్లియర్ చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తప్పించుకుని తిరిగే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.400 కోట్ల వరకు డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా కేంద్రం, రాష్ట్రం, ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిన బకాయిలు ఫస్ట్ సిట్టింగ్‌లోనే వందల కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. మార్కెట్ యార్డులలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. జనగాంలో జరిగిన సమస్యపై చర్యలు చేపట్టామని... భవిషత్‌లో సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని టార్గెట్ పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గతసారి కంటే 5 లక్షల ఎకరాలు పంట తగ్గిందని తెలిపారు. 60 పాడి, 40 రైస్ వస్తుందని డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు.



## డబ్బింగ్ చెబుతున్నప్పుడు కన్నీళ్లొచ్చాయి

సత్యం రాజేష్ కథానాయకుడిగా నటిస్తున్న ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్ టెనెంట్. ఏప్రిల్ 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ప్రియదర్శి ఈ వేడుకలో పాల్గొన్నారు. పోలీస్ అధికారి ఎస్తర్ "నిన్ను నమ్మి వచ్చిన అమ్మాయిని నువ్వే చంపేయడం ఏమిటి? అని ప్రశించగా.. 'రావణాసురుడు సీతని చెరబడితే శిక్ష సీతకెందు పడింది?' అని సత్యం రాజేష్ ఎదురు ప్రశ్నించడం కథ పై మరింత క్యూరియాసిటీని పెంచింది. సంగీతం థ్రిల్ మని మరింత ఎలివేట్ చేసింది. మొత్తానికి రిలీజ్ ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది.

## రంజిత్ రెడ్డి చప్రాసీ ఉద్యోగానికి కూడా పనికిరాడు

**మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం**



**హైదరాబాద్ :** చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విరుచుకుపడ్డారు. రంజిత్ రెడ్డి చప్రాసీ ఉద్యోగానికి కూడా పనికిరాడు అని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసింది. కోళ్లు, గుడ్లు అమ్ముకునే రంజిత్ రెడ్డిని తీసుకొచ్చి ఎంపీని చేశారు కేసీఆర్. ఆయన జీవితంలో చప్రాసీ కూడా కాలేదు. ఆ ఉద్యోగానికి కూడా పనికిరాడు. నువ్వే నా గురువు, నువ్వే నా ఫాదర్ అని రోజు కేసీఆర్‌కు చెప్పేవాడు. నా కన్న తండ్రి కంటే కేసీఆరే గొప్ప అని చెప్పాడు. అక్రమాస్తులను కాపాడుకునేందుకే రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. విశ్వాస ఘాతకుడు రంజిత్ రెడ్డి. ఈయన డాక్టర్ రంజిత్ రెడ్డి కాదు.. కోళ్లకు సూదులిచ్చే డాక్టర్ రంజిత్ రెడ్డి. కోళ్ల దాణా అమ్మి.. 300 ఎకరాల భూములు గుంజుకున్నాడు. చాలా మందిని మోసం చేసిండు.. ఆ జాబితా కూడా త్వరలోనే బయటపెడుతాను. చేవేళ్ల ఆయన ఊరు కాదు. కరీంనగర్‌లో పుట్టిండు.. వరంగల్‌లో బతికిండు. హైదరాబాద్‌లో కోళ్ల దుకాణం పెట్టాడు. ఆయనకున్న ఆస్తులను అఫిడవిట్‌లో పొందుపరచలేదు. కేసులు పెడుతారని భయపడి కాంగ్రెస్‌లోకి వెళ్లారు. ఇవాళ ఎలాగైతే కేసీఆర్‌ను మోసం చేసిండో.. రేపు రేవంత్‌ను కూడా అలాగే మోసం చేస్తాడు అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.

## దైవదర్శనానికి వెళ్లిన కుటుంబం తిరిగి వచ్చేసరికి షాక్...



**రంగారెడ్డి, ఏప్రిల్ 13:** ఆ వ్యాపారి కుటుంబీకులు అంతా ఎంతో ఉత్సాహంగా దైవదర్శనానికి వెళ్లారు. తమ ఇష్టదైవాన్ని దర్శించుకుని ఆనందంగా ఇంటికి తిరుగుపయన మయ్యారు. అయితే ఇంటికి వచ్చిన చూసిన ఆ కుటుంబీకులకు మాత్రం పెద్ద షాకే తగిలింది. అయ్యో ఎంత పని జరిగిదంటూ యజమానులు లబోదిబోమని మొత్తుకున్నారు. ఇంతకీ వాళ్లు తిరిగివచ్చేసే సరికి ఏం జరిగిందనే దానిపై వివరాలలోకి వెళ్తే...

తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్‌గా...

జిల్లాలోని రాజేంద్రనగర్ దొంగలు రెచ్చిపోయారు. తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్ చేసిన దుండగులు.. అదును చూసి ఇళ్లను గుల్ల చేశారు. రాజేంద్రనగర్ బండ్లగూడ వికాస్ నగర్‌కాలనీలో ఓ ఇంటి తాళాలు పగలగొట్టి మరీ దుండగులు చోరీకి తెగబట్టారు. నవీన్ అనే వ్యాపారి ఇంట్లో ఉన్న 12 తులాల బంగారం, వెండి ఆభరణాలలతో పాటు రూ.25 వేల నగదును దుండగులు దోచుకెళ్లారు. వ్యాపారి కుటుంబం ఇంటికి తాళం వేసి దైవ దర్శనం నిమిత్తం బయటకు వెళ్లారు. తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్న నవీన్.. డోర్ ధ్వంసం చేసి ఉండడాన్ని గుర్తించాడు. వేసిన తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు వ్యాపారి సమాచారం ఇచ్చాడు. హుటాహుటిన రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ బృందాలు రంగంలోకి దిగాయి. పలు ఆధారాలను కాప్స్ సేకరించారు. తాళం వేసిన ఇల్లు టార్గెట్ చేసి మరీ దుండగులు చోరికి పాల్పడ్డారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బోగస్ ఓట్ల ఆరోపణపై స్పందించిన ఓవైసీ



**హైదరాబాద్:** హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆరు లక్షల బోగస్ ఓట్లు ఉన్నట్లు బీజేపీ అభ్యర్థి కే మాధవీ లత ఆరోపించారు. ఆ ఆరోపణలను ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ఓటరు జాబితా గురించి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుం దని అన్నారు. అందులో తన పాత్ర ఏమీ లేదన్నారు. ఓటరు జాబితాలో కొత్త పేర్లను జోడించడం, తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం లాంటివన్నీ ప్రతి ఏడాది ఎన్నికల సంఘం చూసుకుంటుందన్నారు. ఈసీకి తానేమీ హెడ్‌ను కాదు అని ఓవైసీ అన్నారు. బోగస్ ఓట్లతో ఓవైసీ గెలుస్తారని మాధవీ లత కామెంట్ చేసిన నేపథ్యంలో ఓవైసీ స్పందించారు. బోగస్ ఓట్లు అంటే అది ఎన్నికల సంఘాన్ని అవమానించడమే అవుతుందని అన్నారు. ఇలా మాట్లాడి హైదరాబాదీ ఓటర్లను అవమానిస్తున్నారని, ఇక్కడ దళిత, వెనుకబడి, మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ ఓటర్లు ఉన్నారని, అందరి ఓట్లతోనే ఎంఐఎం విజయం సాధిస్తోందన్నారు

## నన్ను ఎదుర్కోలేకే మీడియాకు లీకులు.. తప్పుడు వార్తలు

**మెదక్, ఏప్రిల్ 13:** "నన్ను రాజకీయంగా ఎదుర్కనే సత్తా లేక మీడియాకు లీకులు ఇచ్చి, తప్పుడు వార్తలు రాయించి లబ్ధి పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నిస్తున్న తీరు సిగ్గు చేటు" అని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పోటీ కూడా చేయని తనను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్నట్టు కథలు అల్లి ప్రచారం చేయడం బట్ట కాల్చి మీద వేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఓటమి తప్పదని గ్రహించి రెండు పార్టీలు చేతులు కలిపి తనను ఓడించాలని దుష్ట పన్నాగం పన్నుతున్నాయన్నారు. సిద్ధాంతాలు, విలువలు గాలికి వదిలి ప్రజల్ని మభ్యపెట్టే స్థాయికి దిగజారాయన్నారు.

ప్రభుత్వ ఉద్యోగిగా, కలెక్టర్‌గా ప్రజలకు నిజాయతీగా సేవలు అందించానని చెప్పుకొచ్చారు. ప్రజా సేవకుడిగా ఇంకా ఎక్కువ సేవలు అందించడానికి ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చానని వెల్లడించారు. పేద విద్యార్థులకు విద్య అందించేందుకు, స్కిల్ డెవలపమెంట్ కార్యక్రమాల కోసం వంద కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు ప్రకటించానని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి సేవలు అందిస్తా అని మాట ఇచ్చానన్నారు. తాను ఓట్ల కోసం అబద్ధాలు చెప్పే వ్యక్తిని కాదని... నీచ రాజకీయాలు చేసే వ్యక్తిని కాదున్నారు. ఈ విషయం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ప్రజల అభిమానం మెండుగా ఉన్న తనపై విమర్శలు చేయడానికి ఎలాంటి అవకాశం లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నాయని.. తన మనో స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు తన వైపే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు వార్తల పుకార్లు వ్యాప్తి చేయడం మాని విధానాలు సిద్ధాంతాల పరంగా ఎన్నికల్లో తలపడదామని మెదక్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు వెంకట్రామరెడ్డి విజ్ఞప్తి చేశారు

## ఢిల్లీకి వెళ్లనున్న కేటీఆర్.. కారణమిదేనా..?



హైదరాబాద్, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రేపు (ఆదివారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి ప్రస్తుతం సీబీఐ కస్టడీలో ఉన్న సోదరి కవితను కలిసేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు సమాచారం. కస్టడీ సమయంలో రోజూ గంట పాటు కుటుంబ సభ్యులను కలిసేందుకు వెసులుబాటు ఉంది. ప్రస్తుతం సీబీఐ హెడ్‌క్వార్టర్స్‌లో కవిత విచారణను ఎదుర్కొంటున్నారు. సాయంత్రం 6:00 గంటల నుంచి 7:00 గంటల మధ్య న్యాయవాది, కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు అవకాశం ఉంది. రేపు సాయంత్రం ఈ సమయంలో కవితను కేటీఆర్ కలవనున్నట్లు తెలుస్తోంది.

నేడు కూడా విచారణ...

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిన్న(శుక్రవారం) తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 15వ తేదీ వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15 ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఢిల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నిన్నటి నుంచే కవిత సీబీఐ విచారణ మొదలైంది. నేడు కూడా సీబీఐ విచారణను కవిత ఎదుర్కోనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ లోధి రోడ్, జవహర్ లాల్ నెహ్రూ మార్గ్‌లోని సీబీఐ కేంద్ర కార్యాలయంలో కవిత ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితను సీబీఐ అధికారులు ప్రశ్నిస్తున్నారు. లిక్కర్ పాలసి అక్రమాల్లో కవితను కీలక సూత్రధారి, పాత్రధారిగా సీబీఐ పేర్కొన్న సంగతి తెలిసిందే. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఆమ్ ఆద్మీ పార్టీకి వంద కోట్ల ముడుపులు, సౌత్ గ్రూప్ నుంచి డబ్బు సమకూర్చడం, నిందితులు, అప్రూవర్లుగా మారిన వారు ఇచ్చిన వాంగ్మూలాలు, వాట్సాఫ్ చాట్స్‌పై కవతిను సీబీఐ ప్రశ్నిస్తోంది. మౌఖికంగా, లిఖితపూర్వకంగా సీసీటీవి పర్యవేక్షణలో సీబీఐ విచారణ కొనసాగుతోంది. సీబీఐ కస్టడీలో కవితకు ప్రతి 48 గంటలకు ఒకసారి వైద్య పరీక్షలు జరగనున్నాయి.

## నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు..

### కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం



**నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తున్నది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తున్నాయి. ఉదయం నుంచి జిల్లా అంతటా వర్షం పడుతున్నది. అయితే అకాల వర్షాల వర్షంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటకు నష్టం కలిగిందని వాపోతున్నారు. బాన్సువాడ, బీర్కూరు మండల కేంద్రంలోని మార్కెట్‌లో రైతులు పంటను ఆరబెట్టగా వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. అకాల వర్షాలతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళ చెందుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతలను ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కూడా శనివారం ఉదయం వర్షం కురిసింది

## తిరుమలగిరి మార్కెట్‌కు రికార్డు స్థాయిలో ధాన్యం.. భారీగా ట్రాఫిక్ జాం



సూర్యాపేట: సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు రికార్డు స్థాయిలో ధాన్యం తరలివచ్చింది. రెండు రోజుల సెలవుల తర్వాత మార్కెట్ తెరచుకోవడంతో ధాన్యం ట్రాక్టర్లు క్యూకట్టాయి. ఒక్కసారిగా పెద్దసంఖ్యలో ట్రాక్టర్లు మార్కెట్‌కు తరలిరావడంతో జనగాం-సూర్యాపేట రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. రెండు గంటలుగా వాహనాలు కదలకపోవడంతో నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో తిరుమలగిరి వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# కడియం శ్రీహరిపై మందకృష్ణ మాదిగ మరోసారి ఫైర్..

**ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్**



**వరంగల్ :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచుకుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే విలువల గురించి మాట్లాడాలని కడియం శ్రీహరికి మందకృష్ణ సూచించారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓటేయొద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మా దిగలకు ఒక్క లోక్‌సభ సీటు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ నెల 16 వరకు వేచి చూస్తామని, ఆతర్వాత 'గోబ్యాక్ కాంగ్రెస్' నినాదం ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఆ పార్టీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని, తమతో బీసీ, మైనార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని కాంగ్రెస్.. మాదిగలకు ఏదో చేస్తుందన్న నమ్మకం లేదని, పార్లమెంట్‌లో తమ గళాన్ని వినిపించేందుకు ఒక్క ఎంపీకి అవకాశం ఇవ్వనప్పుడు ఆ పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు.